విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, నవంబర్ 2022

ఏపీని మోసం చేసిన నరేంద్ర మోడీ గో బ్యాక్

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : ప్రత్యేక హోదా ఇవ్వకుండా విభజన హామీలు అమలు చేయకుండా ఏపి కి ద్రోహం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో అడుగుపెట్టే నైతిక హక్కు కోల్పోయాడని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ విమర్శించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో ఆయన రాకను వ్యతిరేకిస్తూ శుక్రవారం అనంతలో సీపీఐ నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శి నారాయణ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా ఆపార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు నల్ల జెండాలు, ప్లకార్డులను ప్రదర్శిస్తూ టవర్ క్లాక్ సర్కిల్ నుండి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ. సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి అన్యాయం చేసిన ప్రధాని మోదీ పర్యటనను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని మండి పడ్డారు.ఏపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాని మోదీకి గులాంగిరి చేస్తున్నాడని తనపై ఉన్న ఈడి కేసులకు భయపడి సీఎం జగన్ మోదీకి సాష్టాంగ పడుతున్నాడని ఎద్దేవా చేశారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినదించి 32 మంది తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న కర్మాగారాన్ని ప్రైవేటీకరణ ఎలా చేస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ 2 లక్షల కోట్ల ఆస్తులు ఉన్న విశాఖ ఉక్కు సంస్థ ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదాని కుటుంబానికి 20వేల కోట్లకే అమ్ముకోవడం దుర్మార్గమైన చర్య అని ఏకరువు పెట్టారు. విశాఖలో ప్రజల భూములను సైతం తక్కువ రేటుకు కొనుగోలు చేయడమే కాకుండా ఉక్కు పరిశ్రమను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. సంవత్సరాల తరబడి అమరావతి రాజధాని కోసం ఉద్యమం చేస్తున్న నేపథ్యంలో హైకోర్టు సైతం తీర్పునిచ్చిందని ఆ తీర్పును కూడా సీఎం జగన్ పెడ చెవిన పెట్టడం దారుణమన్నారు.తనను ముఖ్యమంత్రిని చేస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని నమ్మబలికి ఓట్లు అడుక్కున్న వై ఎస్ జగన్ రెడ్డి రాష్ట్రానికి పిడికెడు మట్టి చెంబు నీళ్ళు ఇచ్చిన మోదీ కాళ్ళ వద్ద పొర్లు దండాలు పెడుతున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.వైసీపిని నమ్మి 151 ఎమ్మెల్యేలు,25 మంది ఎంపీలను ఇచ్చిన ఏపి ప్రజలను సీఎం జగన్ నిలువునా మోసం చేస్తున్నాడని విరుచుకు పడ్డారు. అటు ప్రధాని మోదీ ఇటు సీఎం జగన్ 5 కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వారి భవిషత్ ను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారని తూర్పారబట్టారు. ఏపి ప్రజా ద్రోహానికి పాల్పడిన ప్రధాని మోదీ పర్యటనకు సీఎం జగన్, ఎంపి విజయ శాయి రెడ్డి 3 లక్షల మందితో స్వాగతం పలకడం సిగ్గుచేటన్నారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, విభజన హామీలు సాధిస్తానని, ఉత్తరాంధ్ర రాయలసీమల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు మాట తప్పి మడమ తిప్పాడని ఘాటుగా విమర్శించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి వైసీపీ నా లేక బిజెపి నా అంటూ సూటిగా ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోపిడీ ప్రభుత్వాలని వీరి అక్రమాలను చూస్తూ ఊరుకోమన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించేంత వరకు బిజెపి పాలకులు ఎవరు రాష్ట్రానికి వచ్చినా అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రాజేష్ గౌడ్, సంతోష్,చిరంజీవి, ఆనంద్, కుళ్ళా యి స్వామి, నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపిర నాయకులు మల్లికార్జున, కుర్షిద, జానకి, రామయ్య అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి కలలను సాకారం చేసుకోండి

విశాలాంధ్ర - ఉరవకొండ : విద్యార్థులు ఇష్టపడి చదివి తమ కలలను సాకారం చేసుకోవాలని ప్రముఖ క్రియేటర్ కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వీరశైవ కళ్యాణ మండపం లో లయన్స్ క్లబ్ వారు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను ఏ విధంగా అధిరోహించాలో ఆయన అవగాహన కల్పించారు. మనోధైర్యంతో చదివిన ప్రతి ఒక్కరు కూడా వారి లక్ష్యాలను చేరుకుంటారని ప్రతి విద్యార్థి కూడా భయం వీడి ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఎలాంటి స్థాయిలో ఉండాలని కలలు కంటామో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడాలన్నారు. అప్పుడే జీవితంలో విజయాలను సాధిస్తారన్నారు. ఈసందర్భంగా ఆయన జీవితంలో గొప్ప విజయాలు సాధించిన వ్యక్తుల గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, లక్ష్మీనారాయణ ప్రభాకర్ నాయు డు నూర్ మహమ్మద్, సి నాగేశ్వరరావు, ఎంసీ నాగభూషణం, సత్యనారాయణ, బాలచంద్ర,ప్రభుత్వ ఇంటర్ బాలురు బాలికల కళాశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాతి దూలం లాగుడు పోటీలు

విశాలాంధ్ర - బొమ్మనహల్ : మండలంలోని ఉద్దేహాల్ గ్రామంలో గజ గౌరీ దేవి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రాష్ట్రస్థాయిగా రాథిదూలం లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఉద్యాన గ్రామ పెద్దలు యువ కులు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. వారు వృషభాలకు రాతిదూలానికి పూజలు నిర్వహించి పోటీలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు జతలు పోటీలో పాల్గొన్నాయి. రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు హెరాహోరీగా సాగాయి. వాటిలో ఆత్మకూరు మండలం కడియాల పునీత్ రంగారెడ్డి కు చెందిన వృషభలు 5865.6 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.20,000 గెలుచుకున్నాయి. విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామానికి చెందిన భీమ శేఖర్ యాదవ్ కు చెందిన వృషభలు 4891.9 అడుగులు లాగి రెండవ బహుమతి రూ.15,000 గెలుచుకోగా, బొమ్మనహల్ మండలం ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన బసన్న వృషబాలు 4870.8 అడుగులు లాగి మూడవ బహుమతి పదివేలు గెలుచుకున్నాయి. బొమ్మనహల్ మండలం లింగదహాళ్ల గ్రామానికి చెందిన ఎర్రి స్వామి ఎద్దులు 4770 .10 అడుగులు లాగి నాలుగో బహుమతి రూ.8,000 రూపాయలు గెలుచుకున్నాయి. ఆత్మకూరు మండలం సిద్దలాం పురం గ్రామానికి చెందిన పోలన్న వృషభలు 3500 అడుగులు లాగి 5వ బహుమతి రూ.5,000 గెలుచుకున్నాయి. బళ్ళారి జిల్లా ఆంధ్రాలో కు చెందిన వీరేష్ వృషబాలు 3,500 అడుగులు లాగి ఆరో బహుమతి 3,000 రూపాయలు గెలుచుకున్నాయి. రాతిదూలం లాగుడు పోటీలు చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాదిమంది పాల్గొని వీక్షించారు.

సాఫ్ట్ బాల్ పోటీల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

విశాలాంధ్ర-రాప్తాడు : అంతర్జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో రాణించేందుకు చక్కటి తర్ఫీదు తీసుకుని ముందుకు సాగాలని రైపర్ కళాశాల కరస్పాండెంట్ రాఘవేంద్ర రెడ్డి సూచించారు. గత నెలలో గుజరాత్‌లో జరిగిన జాతీయ సాఫ్ట్ బాల్ పోటీల్లో అనంతపురం నగరానికి చెందిన మహేష్ పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటి పతకాలను సాధించాడు. సాఫ్టబాల్ ఆటగాడు మహేష్‌కు రైపర్ కరస్పాండెంట్ రాఘవేంద్రరెడ్డి శుక్రవారం రూ.5వేలు నగదు అందజేసి సత్కరించారు. మహేష్ మాట్లాడుతూ తాను జాతీయ స్థాయి ఆటగాడిగా ఎదిగానంటే సాఫ్టబాల్ ఏపీ సీఈఓ సి.వెంకటేసులు సహకారం మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా, పీడీ ఓంకారేశ్వర్, ఏఓ ఉమామహేశ్వం'రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-బొమ్మనహల్ : గర్భవతులు పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని గర్భవతులకు వైద్య సిబ్బంది సూచించారు. శుక్రవారం మండలంలోని బండూరు గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. బీపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడే సందర్భంగా ఎక్కువ రోజులు నీటిని నిలువ చేస్తే దోమల వ్యాప్తి చెంది రోగాల బారిన పడతారని, నీటిని ఎక్కువ రోజులు నిల్వ చేయకూడదన్నారు.దోమలు పెరగకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.హెల్త్ సూపర్వైజర్ యుగంధర్,ఆరోగ్యకార్యకర్త గోవర్ధన్,ఏఎన్ఎంవిజయలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- అనంతపురం : శింగనమలలో ఈనెల 16వ తేదీన మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నిర్మల కుమారి తెలిపారు. ఈ సమావేశానికి ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు తీసుకురావాలని తెలిపారు.ప్రజా ప్రతినిధులు, జడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ ఎంపీపీలు తప్పకుండా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

మిరపపంట తొలగింపు

విశాలాంధ్ర-విడపనకల్లు : గత కొన్ని రోజుల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు వేసిన మిర్చి పంట ఎక్కువ తేమ అధికంగా కావడం వల్ల రైతులు వేసిన మిరప పంట కరక్కముకల గ్రామంలో శుక్రవారం రైతు మిరప పంట తొలగించారు. ఈసందర్భంగా రైతు కె నగేష్ మాట్లాడుతూ నాకు ఉన్న రెండు ఎకరాల పొలంలో మిరప పంట సాగు చేసి రెండున్నర నెలల పైరును తొలగించడం జరుగుతుంది. భారీ వర్షాల వల్ల నల్లి రావటంతో మిరప పంట పూర్తిగా నష్టపోయినదని రైతు ఆవేదన చెందాడు. ఎకరాకు 40 వేల వరకు ఖర్చుపెట్టి ఎనభై వేల వరుస నష్ట పోవట ంతో ఎద్దుల దున్నడం జరిగింది అని తెలిపారు.

టిడ్కో ఇండ్లు సందర్శిస్తాం

విశాలాంధ్ర-తాడిపత్రి : స్థానిక పుట్లూరు రోడ్డు ఆర్డిటి కాలనీ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కదిరి శ్రీకాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తాడిపత్రి నియోజకవర్గ పరిధి లోని అన్ని గృహ నిర్మాణ పథకాలు, జగనన్న కాలనీలు, టిడ్కో ఇల్లు సందర్శించి ఒక్కొక్క కాలనీలో ఎన్ని ఇళ్ళులు మంజూరైనాయి. ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం నిధులు అందజేసింది, బేస్మెంట్, లింటెల్, రూఫ్ దశలో ఎన్ని ఇల్లు ఉన్నాయో పరిశీలిస్తూ, టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తయినా లబ్ధిదారులకు అందించార లేదా అనే సముదాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, లబ్ధిదారుల ఇబ్బందులన్ని రికార్డు చేస్తామన్నారు.ప్రభుత్వం ఇస్తున్న 1.80 లక్ష వేల రూపాయలు కాకుండా ఎంత మొత్తం లబ్ధిదారుల చేతి నుంచి పడుతుందో, జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు ఎంత ధర చెల్లించారు. ఎంత ఖర్చు చేశారో ప్రస్తుతం ఆ భూముల పరిస్థితి ఏ విధంగా ఉందో, కాలనీలో మౌలిక సదుపాయాలను పరిస్థితిని పరిశీలించి ప్రతి అంశాన్ని ఫోటోలు వీడియోలు తీసి ఈనెల 14వ తేదీన సోషల్ మీడియా ద్వారా జగనన్న మోసం అనే హ్యాష్ ట్యాగ్ తో జగనన్న ఇళ్ల దుస్థితి, కాలనీల పరిస్థితిని సోషల్ మీడియా లో పోస్ట్ చేసి ప్రభుత్వానికి ప్రజలకు తెలిసేలా చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కిరణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు హర్షద్ అయుబ్, గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మణికంత, సుదర్శన్, గోపి పాల్గొన్నారు.

లారీ ఢీకొనీ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని డొనెకల్లు గ్రామ చెందిన బోయ భీమప్ప (71) జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం నిలిపి వుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో జరిగింది. స్థానికులు బంధువులు వెంటనే గుంతకల్లు ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

తాడిమర్రి మండలంలో టీడీపీ సత్తా చాటాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం : ధర్మవరం నియోజకవర్గం, తాడిమర్రి మండలంలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలపై గ్రామ స్థాయి నుంచి పోరాటం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. అనంతపురంలో తమ స్వగృహంలో తాడిమర్రి మండలానికి చెందిన టిడిపి ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్ఛార్జ్ లతో సమావేశం నిర్వహించారు. తాడిమర్రిలో ఉన్న సమస్యల గురించి ముందుగా తెలుసుకున్నారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఈ మండలంలో గత ఎన్నికల్లో వైసీపీకి మెజార్టీ వచ్చిందని.. అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ప్రజల్లోనూ ముఖ్యంగా ఆ పార్టీ నాయకుల్లోనే అసంతృప్తి కనిపిస్తోందన్నారు. ఎమ్మెల్యే తీరు వలన సొంత పార్టీ నాయకులు కూడా విసిగిపోయారన్నారు. మరోవైపు ప్రభుత్వం మీద వ్యతిరేకత పెరుగుతున్న తరుణంలో మనం మరింతగా గ్రామాల్లో బలపడాల్సిన అవసరం ఉందన్నారు. తాడిమర్రి మండలంలో మనకు మెజార్టీ పెరిగితే ధర్మవరంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో చిన్న చిన్న విభేధాలు ఉంటే పక్కన పెట్టి ఐక్యతగా పని చేయాలని సూచించారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన తప్పిదాలు ఇక మీద ఉండకూడదని.. నియోజకవర్గ ఇన్ ఛార్జి గా శ్రీరామ్ మీకు అందుబాటులో ఉంటారన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా నేరుగా శ్రీరామ్ మీ వెంట వస్తారని సునీత అన్నారు. ఇక నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ఎన్టీఆర్ గెస్ట్ స్కాలర్షిప్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-యాడికి : మండలంలోని పదవ తరగతి చదువుతున్న బాలికలు ఎన్టీఆర్ విద్యాసంస్థల అధినేత్రి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించు ఎన్టీఆర్ గెస్ట్ స్కాలర్షిప్ కోసం ఆన్ లైన్ ద్వారా పరీక్ష నిర్వహిస్తున్నారని టిడిపి సీనియర్ నాయకులు రుద్రమ నాయుడు తెలిపారు. ఈ పరీక్షను డిసెంబర్ 4న నిర్వహిస్తారు. పరీక్ష రాసే విద్యార్థినులు ఈనెల 11 నుండి 30వ తేదీ వరకు ఎన్టీఆర్ వెబ్ సైట్ లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పరీక్ష ఆన్ లైన్ ద్వారా ఇంటి వద్దనే రాయవచ్చు అని తెలిపారు. పరీక్ష నూరు మార్కులకు ఉంటుందని, మ్యాథమెటిక్స్ , సైన్స్ , ఇంగ్లీష్ ,సోషల్, కరెంట్ అఫైర్స్ ఒక్కో సబ్జెక్టు పై 20 మార్కులకు పరీక్ష ఉంటుందని తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి 10 ర్యాంకుల వారికి నెలకు రూ.5, వేలు,, తరువాతి 15 ర్యాంకులు కనబరిచిన వారికి నెలకు రూ.3 వేలు ఇంటర్ పూర్తయ్యేదాకా అందిస్తారన్నారు.

గ్రంథాలయ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలం గడేకల్ గ్రామ సచివాలయంలో విడపనకల్ వైస్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి వారి చేత 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. గడేకల్ మాజీ సర్పంచులు కరణం భీమరెడ్డి, మేకల పంపావతి, మండల గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు మహబూబ్ బాషా, సోమయ్య, సురేష్ బాబు, సర్పంచ్ సుశీల ఉమాశంకర్, ఉప సర్పంచ్ పార్వతి, ఎంపిటిసి ఓబులేష్, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలూ....చరవాణి తీసుకురండి..!

విశాలాంధ్ర-బొమ్మనహళ్ : సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు బైజూస్ సంస్థ రూపొందించిన పాఠ్యాంశాలను అందు బాటులోకి తీసుకు రానున్నారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే పాఠశాలలో పిల్లల్ని సన్నద్ధం చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి చరవాణి తీసుకురమ్మని తరగతి గదుల్లో బైజూస్ యాప్ డౌన్లోడ్ చేయిస్తున్నారు. నాలుగవ తరగతి నుంచి బోధన నాలుగో తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల చరవాణి నంబర్లు సేకరించారు. నవంబర్ నుంచి ఈ పాఠాలు ప్రారంభం అవుతాయని అధికారులు చెబుతున్నారు. యాప్ డౌన్లోడ్ చేసుకున్న తరువాత వచ్చే ఓటీపీ నమోదు చేస్తే పాఠ్యాంశాలు వస్తాయని, ఇంటి వద్ద అభ్యసిస్తే సరిపోతుంది అని అధికారులు అంటున్నారు. స్మార్ట్ ఫోన్ లేని వారిలో ఆందోళన....ఈ యాప్ తప్పనిసరి కాదని చెబుతున్న స్మార్ట్ ఫోన్ లేని వారిలో ఆందోళన వ్యక్తం అవుతుంది. సాధారణంగా ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులే ఎక్కువగా చదువుతుంటారు. ఇందులో నిరుపేదలే అధికం. కొందరు ఇప్పటికే ఆండ్రాయిడ్ ఫోన్లు వినియోగించలేకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అంతర్జాల సౌకర్యం పూర్తిస్థాయిలో ఉండడం లేదు. ఇలాంటి చోట ప్రజలు సాధారణ ఫోన్లు వాడుతున్నారు. కరోనా సమయంలో లాక్ డౌన్ కారణంగా రెండు సంవత్సరాల పాటు పాఠశాలలు మూతపడ్డాయి. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా కొన్ని పాఠశాలలు ఆన్లైన్ తరగతులు నిర్వహించాయి. చాలామంది విద్యార్థులు ఆన్లైన్ తరగతులను వినియోగించుకోలేక పోయారు. ప్రస్తుతం బైజూస్ యాప్ డౌన్లోడ్ చేసి దాని ద్వారా ఆన్లైన్లో లో పాఠ్యాంశాలు బోధించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

డౌన్లోడ్ ప్రక్రియ సాగుతుంది....మండల విద్యాధికారి తిమ్మప్ప

ప్రభుత్వ పాఠశాలలో బైజూస్ యాప్ ను ఉపాధ్యాయులు డౌన్లోడ్ చేస్తున్నారు. చైల్డ్ ఇన్ఫో ఆధారంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు స్మార్ట్ ఫోన్ ఉందా లేదా అనే వివరాలు సేకరిస్తున్నారు. స్మార్ట్ఫోన్ లేనివారి విషయమై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. తరగతుల వారిగా యాప్ డౌన్లోడ్ చేస్తున్నాం. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులు ఇవ్వడం వల్ల ఇబ్బంది ఉండదు.

గడప గడపకి మన ప్రభుత్వం

విశాలాంధ్ర-యాడికి : మండల పరిదిలో పిన్నేపల్లి గ్రామ ప్రజలను పలకరిస్తూ గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్నటువంటి నవరత్నాలు వివరించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి పథకాలు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందిని వాలంటీర్లకు సూచించారు.గ్రామాల ప్రజలు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అందుతున్న పథకాలకు హర్షం వ్యక్తం చేశారు. పిన్నే పల్లి ప్రజలు త్రాగునీటి కొళాయిలు డ్రైనేజీ కాలువలు,లేక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పంచాయతీ ఈఓ ఎర్రిస్వామి తో మాట్లాడి సమస్యని పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు,ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటేశులు,మాజీ జడ్పీటీసీ వెంకటరామి రెడ్డి, వైసీపీ నాయకులు బాలరమేష్ బాబు, ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్,ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ మోహన్, జెసి నారాయణ రెడ్డి,తలారి నాగేష్, ఉమ్మడి రామాంజులరెడ్డి, కొత్తరాయుడు ,బాలపెద్దయ్య,కోట చౌదరి కంభగిరి,రాముడు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

విశాలాంధ్ర - రాప్తాడు : మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నామని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి అన్నారు. రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు మండల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో వర్షాలకు ఎక్కడైనా రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిని ఉంటే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలన్నారు. ప్రతిపక్ష సభ్యులు విమర్శించడం మాని గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలన్నారు. మురుగుకాలువలు, ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పసుపుల హేమావతి, వైస్ ఎంపీపీలు రామాంజి, వరలక్ష్మి, ఎంపీడీఓ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

ఆజాద్ మార్గదర్శకాలను విద్యార్థి అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : మౌలానా అబుల్ కలాం ఆజాద్ మార్గదర్శకాలు ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని రెక్టర్ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ సి. శశిధర్ పేర్కొన్నారు. శుక్రవారం పరిపాలన భవనంలో మౌలానా అబుల్ చిత్ర పటానికి రెక్టార్, రిజిస్ట్రార్ పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. రెక్టార్ యం.విజయ కుమార్ మాట్లా డుతూ భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి గా విద్యార్థుల జీవితాల్లో వెలుగులను నింపిన మహనీయుడని కొనియాడారు.సుమలత, వి.ఆర్ భానుమూర్తి , ఇ. కేశవ రెడ్డి, కిరణ్మయి, శోభా బిందు, సుబ్బారెడ్డి, ఆచార్య సురేష్ బాబు, డి ఆర్ లు మధు సూధన రెడ్డి , దుర్గా ప్రసాద్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారని పి.ఆర్.ఓ. డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి పాల్గొన్నారు.

పాల్తూరు గ్రామంలో తెగిన విద్యుత్ తీగ

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలంలోని పాల్తూరు గ్రామంలో శుక్రవారం ఉదయం హవళిగి బస్టాండ్ సమీపంలో ఉన్న వలంగా విద్యుత్ తీగ తెగి కిందకి పడిపోయింది. అక్కడున్న ప్రయాణికులు, స్థానికులు భయాందోళన గుర య్యారు. అక్కడ ఉన్న ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఉపిరి పిల్చుకున్నారు. పోలీసులు విద్యుత్ శాఖ సిబ్బంది తక్షణమే చర్యలు చేపట్టిన ట్లు విద్యుత్ శాఖ ఏఈఈ సత్యం తెలిపారు. పలు ప్రాంతాల్లో జాయింట్ ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని. స్థానికులు తెలిపారు

యువకుడిపై హత్యాయత్నం

విశాలాంధ్ర-బొమ్మనహళ్ : బొమ్మనహల్ మండల పరిధిలోని అరే సముద్రం గ్రామంలో ఓ యువకుడి పై అత్యాయత్నం జరిగిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. బొమ్మనహాళ్ ఎస్సై శివ తెలిపిన వివరాల మేరకు ఆ గ్రామా నికి చెందిన పవన్ (34) అనే యువకుడు పై ఆ గ్రామానికి చెందిన మోహన అనే యువకుడు పాత కక్షలు మనసులో పెట్టుకొని గౌరీ ఉత్సవాల్లో గజ గౌరీ నిమజ్జనం సమయంలో మోహన్ అతని తండ్రి విశ్వనాథ లు కలిసి పవన్ పై దాడి చేసి కత్తితో గొంతు కోశారు.స్థానికులు బంధువులు వెంటనే బళ్ళారి విమ్స్ తరలించారు. పవన్ సోదరుడు సురేష్ ఫిర్యాదు మేరకు విశ్వనాథ మోహన్ మరో మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 12, నవంబర్ 2022

రైతులకు విత్తనాలు మందులు పంపిణీ చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: రైతు భరోసా కేంద్రాల నుండి రైతులకు సబ్సిడీ పైన రబీ లో పంటలు సాగు చేసే రైతులకు విత్తన కాయలు పురుగుల మందులను అందుబాటులో ఉంచి పంపిణీ చేయాలని జిల్లా అగ్రి అడ్వైజర్ బోర్డ్ చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. కొత్తచెరువులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పిఎం కిసాన్ ఇంకా ఎవరైనా వేలిముద్రలు వేయని వారు ఉంటే వారిది వేయించాలని సిబ్బందికి సూచించారు. అలాగే పంట నమోదు చేసిన రైతులవి ఆన్లైన్ చేసి వారి వద్ద నుండి వేలిముద్రలు సేకరించాలన్నారు. పొలాల దగ్గర విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ందున ఎక్కడైనా విద్యుత్ లైన్ లో ప్రమాదకరంగా ఉంటే వాటిని తక్షణమే మరమ్మత్తులు చేయాలని సూచించారు. పశు వులకు సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున వాటికి గ్రామాల్లోకి వెళ్లి వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రి అడ్వైజర్ మండల చైర్మన్ ప్రమీల శ్యాంసుందర్ రెడ్డి, వెటర్నీ ఏ డి పాటిల్ మల్లేష్ గౌడ్, వ్యవసాయ అధికారి నటరాజు, విద్యుత్ ఏ ఈ వెంకటేష్ నాయక్ మరియు రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుపడితే పుట్టగతులు ఉండవు

విశాలాంధ్ర-లేపాక్షి: స్వార్థ రాజకీయాల కోసం అభివృద్ధి కోసం వచ్చిన నిధులను కూడా అభివృద్ధి పరచుకోకుండా అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి ప్రజా సంక్షేమానికి తూట్లు పడుచడమే కాకుండా అభివృద్ధి కి అడ్డుపడితే పుట్టగతులు ఉండవని లేపాక్షి టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణంలో విలేకరుల సమావేశం చేశారు. టిడిపి మండల కన్వీనర్ జయప్ప మాజీ ఎంపీపీ ఆనంద్ సిటీ అంజనేయులు విద్యార్థి నాయకుడు అభిషేక్ లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధిపై అడుగు వేయడం లేదని .లేపాక్షి పరిధిలోని గలిబి పల్లి రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు చేసి రోడ్డు మాత్రం వెయ్యలేదన్నారు. ఎక్కడ ఎమ్మెల్యే బాలకృష్ణ కృషితో ఇప్పుడు రోడ్డు నిర్మిస్తే టిడిపికి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో వైసీపీ నాయకుల అడ్డుపడుతున్నారన్నారు. గత కొద్ది రోజుల క్రితం హిందూపురం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాలకృష్ణను ఆ గ్రామస్తులు రోడ్డు పరిస్థితి పై తెలుపగా ఏదో ఒక నిధులతో రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట మేరకు రాజ్యసభ సభ్యులు కనకమెడల రవీంద్ర కుమార్ ఎంపీ ల్యాండ్స్ నుండి గలిబి పల్లి రోడ్డు వేయడానికి 35 లక్షలు కేటాయించడం జరిగిందనిబాలకృష్ణ పురంపై ఎంత ఆలోచనతో కష్టపడుతున్నాడో ప్రజల అర్థం చేసుకోవాలన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ఈ నిధులు కేటాయించి రోడ్డు పూర్తి చేయాలనే తెలపగా ఈ రోడ్డు నిర్మాణానికి ముందే నిధులు మంజూరు అయ్యాయని ఇప్పుడు ఎంపీ నిధులతో ఆ రోడ్డు వేయలేమని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని ఈ నిధులు సద్వినియోగం చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. సదాశివరెడ్డి గంగిరెడ్డి రవి నరసింహారెడ్డి శ్రీరామప్ప శంకరప్ప అంగిడి అంజి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగ స్వామి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ నిర్వహించారు. పిల్లలతో కలిసి భోజనం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పెంచాలని సూచించారు. పిల్లలు ఇంటి నుంచి బాక్స్ తీసుకొని రాకుండా ఇక్కడ నాణ్యమైన భోజనం పెట్టినచో పిల్లలు హాజర శాతం పెరుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రామయ్య కుటుంబానికి సిపిఐ పార్టీ అండ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం లోని సోమందేపల్లి మండలంలోని కావెటి నాగే పల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల కుటుంబానికి జరిగిన అన్యాయానికి గత రెండు రోజుల నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం మొదట సబ్ కలెక్టర్ ను కలవడానికి ఎంత ప్రయత్నించినా సబ్ కలెక్టర్ అందుబాటులోకి రానియెడల శుక్రవారం పెనుగొండలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట కొంత సేపు ధర్నా నిర్వహించారు. అనంతరం పోలీసులు వారిని నిర్బంధంలో తీసుకొని స్టేషన్కు తరలించారు. శ్రీరాములకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని ఉద్దేశంతో సత్యసాయి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మరియు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు గత రెండు రోజుల నుంచి వారి కుటుంబానికి అండగా ఉంటామని వారి వారికి జరిగిన అన్యాయానికి న్యాయం చేసే వరకు సిపిఐ పోరాడుతుందని కావున వారికి సంఘీభావంగా శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు పాల్గొని సంఘీభావం తెలిపారు.

వివిధ కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములో, గ్రామీణ ప్రాంతాలలో పలు కార్యక్రమాలను శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని మల్కాపురం గ్రామంలోని చెరువులో గంగ పూజను నిర్వహించారు. తదుపరి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా చౌడమ్మ దేవాలయ నిర్మాణానికి వారు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తొగట వీర క్షత్రియ చైర్మన్ భర్త గడ్డం శ్రీనివాసులు వైసిపి వార్డ్ ఇంచార్జ్ డోలా రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో నూతనంగా ఏర్పాటైన తాత్కాలిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు కూడా ఎమ్మెల్యే కేతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, డి.ఎస్.పి రమాకాంత్, సిఐలు మనుసురుద్దీన్, సుబ్రహ్మణ్యం, రాజా, మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరి నాగరాజు, భాగ్యలక్ష్మి, పట్టణంలోని 40 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే తో పాటు పోలీస్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లు ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని పోలీస్ సమస్యలను గూర్చి తెలియజేశారు. అంతేకాకుండా వన్ టౌన్, టూ టౌన్, రూరల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత లేకుండా చూడాలని, అప్పుడే అందరికీ తగిన న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. తదుపరి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో సిబ్బంది సమస్యను త్వరితగతిగా పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు.

మృతుల కుటుంబాలను పరామర్శ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే ఇటీవల కమ్మ పాలెం కు చెందిన టిడిపి నాయకులు ఈ చౌదరి పత్తిపాటి సంజీవప్ప అనారోగ్యంతో మృతి చెందారు. వీరి కుటుంబాలను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పుట్టపర్తి రోడ్లో ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ఉన్న నాగప్ప జయమ్మ ఇటీవల మృతిచెందారు. వారి కూతురికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మీరు ధైర్యంగా ఉండాలని మీకు అండగా మేము ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శివ, ప్రసాద్, ఎస్ వంశీ కిషోర్, సైకిల్ షాప్ బాబా, గాజుల చంద్రమోహన్, బండ్లపల్లి రాజు, నల్లమాడ శంకర్, ఐస్ వెంకటేష్, వైవి మురళి పాల్గొన్నారు.

సామాజిక సేవ అవార్డు అందుకున్న వెంకటేష్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణానికి చెందిన కన్నా వెంకటేష్ శుక్రవారం నాడు నిర్వహించిన గుంతకల్లు పట్టణంలోని వైట్ హౌస్ లో రెడ్ డ్రాప్ వారి సంస్థ 11వ వార్షికోత్సవం వేడుకల్లో వెంకటేష్ రాష్ట్రస్థాయి సామాజిక సేవ అవార్డును అందుకున్నారు. వివరాలకు వెళితే ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా గుంతకల్ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి, డి.ఎస్.పి నర్సప్ప, అనంతపురం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కాపు భారతి, జబర్దస్త్ నటుడు వాసు, ప్రపంచ రక్త రికార్డు గ్రహీత 226 సార్లు స్వచ్ఛందంగా రక్తం ఇచ్చిన రక్తదాత సందీప్ వాళ్ళ చేతుల మీదుగా అవార్డును, ప్రశంసా పత్రములు కూడా అందుకున్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో"రక్త బంధం ఆర్గనైజేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ"ద్వారా ఇప్పటికే వేలమందికి రక్తదానాన్ని ఇప్పించి ఎన్నో ప్రాణాలను కాపాడటంలో కృషిచేసిన కన్నా వెంకటేష్ ను అభినందించారు. తదుపరి కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన కార్యక్రమాన్ని దైవ కార్యంగా భావించినందునే, నాతోటి రక్తదాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం విజయవంతం అవడంతో పాటు ఎన్నో ప్రాణాలను కాపాడటం నాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందన్నారు. నా సేవా సంస్థకు ఏ సమయంలో కూడా రక్తం అవసరం ఉన్నవారికి, తప్పక నా వంతుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. నాకు ప్రస్తుతం ఈ అవార్డు, ప్రశంసా పత్రం నా రక్త దాతలకే అంకితం చేస్తున్నానని తెలిపారు.

బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణాలు

విశాలాంధ్ర - అగళి : మండలంలోని మదూడి గ్రామంలో నెలకొల్పిన అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (ఏడిసిసి) బ్యాంకులో శుక్రవారం నుంచి బంగారు ఆభరణాలపై రుణాలను ప్రారంభించడం జరిగిందని, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కారుణ్య రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 63 పైసల వడ్డీతో రూ.2లక్షల రూపాయల వరకు బంగారు అభరణాలపైన రుణాలను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బంగారు ఆభరణాల తనకాపై రూ.20 లక్షల రూపాయల వరకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా కల్పిస్తామని ఆయన తెలిపారు. రోళ్ల అగళి మండలం లోని తమ బ్యాంక్ ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన సూచించారు.ఈ కార్యక్రమంలో అగళి సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎస్ ఆర్ జయరామప్ప, రోళ్ల సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాం నాయక్, సర్పంచ్ శివకుమార్ రోళ్ళ సెక్రటరీ హనుమంతరాయప్ప, ఆగలి సెక్రటరీ భోజన్న విశ్రాంత ఉద్యోగి కల్లప్ప వైకాపా నాయకులు చంద్రప్ప పాల్గొన్నారు.

సవితమ్మకు సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణము నందు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ సోదాలు జరిపిన అనంతరం రోజురోజుకు నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు ఆమెను పరామర్శించి మనోధైర్యం నింపుతూ తమ మద్దతును తెలుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మరియు మాజీ జెడ్పిటిసి వెంకటరమణ, మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు అనేక పంచాయతీల నుంచి కుల సంఘాల నాయకులు విచ్చేసి సంఘీభావం తెలిపారు.

మున్సిపాలిటి మార్పు కోసం కౌన్సిల్ తీర్మానం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తి నగర పంచాయతీని గ్రేట్ 2 మున్సిపాలిటీగా మార్పు చేయడానికి కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. శుక్రవారం చైర్మన్ తుంగ ఓబుళపతి అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యుడు దద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం పుట్టపర్తి నగర పంచాయతీలో జనాభా పెరిగిందని, అందుకు తగ్గట్టుగా అవసరాలు పెరిగాయని, ఆర్థిక వనరులు కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు గ్రేట్ 2 మున్సిపాలిటీగా రూపాంతరం చెందితే ప్రభుత్వము నుంచి ఆర్థిక వనరులు అధికంగా పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించడానికి ఆమోదం తెలిపారు. అనంతరం సత్యసాయి జన్మదిన వేడుకల ఏర్పాట్లపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 23 వరకు జయంతి వేడుకలు జరుగుతాయని అందుకు నగర పంచాయతీ అధికారులు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు భక్తులకు పర్యాయతకులకు తలత్తకుండా పనిచేయాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మరుగుదొడ్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు మునిసిపల్ సాధారణ నిధులు 30 లక్షలు వినియోగించడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. కౌన్సిలర్లకు మౌలిక సదుపాయాల కల్పనలో బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో కమీషనర్ వెంకటరామిరెడ్డి, సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏ ఇ స్వాతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, కౌన్సిలర్లు సాయి గీత, సూర్య గౌడ్, లక్ష్మీపతి, చెరువు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం అడుగుజాడల్లో అందరూ నడవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తొలి విద్యాశాఖ మంత్రి, స్వర్గీయ జనీబ్బ్ మౌలాలి అబ్దుల్ కలాం ఆజాద్

అడుగుజాడల్లో అందరూ నడవాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్య వతి తెలిపారు. పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల పౌర ప్రధాన శాఖ గ్రంథాలయంలో శుక్రవారం అబ్దుల్ కలాం ఆజాద్135వ జయంతి వేడుకలను పాఠకుల మధ్య ఘనంగా నిర్వహించు కున్నారు. తొలుత చిత్రపటానికి పూలమా లవేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ విద్యావంతులే అసలైన జాతి సంపదని, దేశంలోనే గర్వించదగ్గ విద్యావంతుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ,మేధావి, పరిపాలన అధ్యక్షుడు, మన దేశ ప్రథమ విద్యాశాఖ మాత్యులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగానే జాతీయ విద్యా దినోత్సవం కూడా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు.దేశ ప్రగతికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కుటుంబ ఎదుగుదలకు,వ్యక్తిగత వికాసానికి దోహద పడగలిగేది మాత్రమే అసలైన విద్య అని తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది రమణా నాయక్,శివమ్మ,గంగాధర్,పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు ప్రోత్సహించకండి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: బాల్య వివాహాలు ప్రోత్సహించకూడదని శ్రీ సత్యసాయి జిల్లా ప్రభుత్వ ఖాజీ అన్సార్ భాష పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పాతూరు నూరే మదీనా మజీద్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ సంఘం ఆదేశాల మేరకు బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదని, అమ్మాయి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత నే వివాహాలు జరిపించాలన్నారు. అనంతరం నూరే మదీనా మజీద్ హజరత్ రాళ్లపల్లి బాబాసాహెబ్, ముతవల్లి చిన్న ముష్కిన్,ల ఆధ్వర్యంలో జమాత్ సభ్యులు శాలువా పూలదండలతో ప్రభుత్వ ఖాజీ అన్సార్ భాష,డిప్యూటీ ఖాజీ హర్షద్ బాషాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాతూరు జమాత్ ఆరసిఫక్రుద్దీన్,మౌజన్దస్తగిరి,పక్కీరప్ప,మ స్తాన్,బాబు, కుళ్లాయప్ప, మాబు, దస్తగిరి, ముజాఫర్,పాల్గొన్నారు.

హాకి లీగ్ విజేత ధర్మవరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఆర్డిటి క్రీ డ మైదానంలో జరుగుతున్న అండర్ 14 హాకీ బాలుర పోటీలలో ధర్మవరం జట్టు విజేతగా నిలిచిందని ఆర్డిటి కోఆర్డినేటర్ ఓబులేసు తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ హాక్ లీగ్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగిందని,ఈ పోటీలలో గౌట్లూరు,పుట్టపర్తి, కుంటిమద్ది ,కొత్తచెరువు, ధర్మవరం జట్ల మధ్య పోటీలు పోరా హెూరీగా జరిగాయని తెలిపారు. ఈ టోర్నీలో ధర్మవరం ఆర్ డి టి సెంటర్ విజేతగా నిలువగా, గౌట్లూరు జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. ధర్మవరం క్రీడాకారుడు పవన్ కుమార్కు బెస్ట్ ప్లేయర్ అవార్డు కైవసం చేసుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబులేసు విజేతలకు టోపీలను అంద జేశారు.ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథ రావు,నగేష్, ఆర్డిటి హాకీకోచ్ అనిల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నూతన మండల కమిటీ

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల సిపిఐ కార్యదర్శిగా దాసరి సుధా కర్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు శుక్రవారం మండల కేంద్రములోని సాయి నగర్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ నూతన కమిటీ ఏర్పాటు చేసారు.ముఖ్య అతిథులుగా సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు హాజరై కమిటీ సభ్యులతో చర్చించి,సోమందేపల్లి ప్రాంతం లో పార్టీని బలోపేతం చేయాలని పేదల కోసమే కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని కమ్యూనిస్టు పార్టీకి ఉన్నటువంటి చరిత్ర చాలా గొప్పదని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది 11మంది కమిటీ సభ్యులుగా గుర్తించి మండల కార్యదర్శిగా దాసరి సుధాకర్ ఎన్నుకోవడం జరిగింది సహాయ కార్యదర్శిగా డి.దామోదర్, సాయి నగర్ చంద్ బాషాను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులుగా వెంకటేష్,అల్లా బకాష్, డి వెంకటేష్, బాబజాన్, ఓబులేష్,మారుతి,రమేష్,లను ఎన్నుకున్నారు.

రైల్వే ప్లాట్ఫారంలో కూలి మృతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్లాట్ఫారంలో శుక్రవారం ఉదయం అనారోగ్యంతో కూలి మృతి చెందాడు. రైల్వే జి ఆర్ పి స్టేషన్ హౌస్ ఆఫీసర్ షణ్ముఖ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకకు చెందిన బెల్గాం జిల్లా గోకాకు తాలూకా కౌలు జల్ కి గ్రామానికి చెందిన ఆర్. కాసిం షాప్ వాలేకర్ (72) ఇతని కుటుంబ సభ్యులు ఈత పరకాలతో వ్యాపారం చేసుకొని జీవించేవారని తెలిపారు. దినచర్యలో భాగంగా రామగిరి పరిసర ప్రాంతాలలో ఈత ఆకులు సేకరణ చేసి, పరకలు తయారు చేసే సమయంలో, మృతుడు అనారోగ్యంతో ఉండడం చూసి, కుమారుడు వెంటనే ఊరికి వెళ్లాలని తండ్రితో తెలిపాడు. ఇందులో భాగంగానే ధర్మవరం నుంచి కర్ణాటక వెళ్లేందుకు రైల్వే స్టేషన్ వచ్చాడు. అనుకోకుండా జ్వరంతోపాటు అనారోగ్యం తీవ్రం కావడంతో ఆకస్మాత్తుగా మృతి చెందాడని తెలిపారు.సమాచార అందుకున్న జి ఆర్ పి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చిరునామా కొరకు వెతకగా, మృతుని దగ్గర చిన్న పుస్తకం ఆధారంగా, వివరాలు కనుగొని కుమారునికి తెలియజేశారు. శవాన్ని శవ పరీక్ష నిమితం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకున్న తర్వాత,మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

14 న వన్ మ్యాన్ కమిషన్ రాక

విశాలాంధ్ర - అగళి : మడకశిర నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో ఈ నెల 14నుంచి 17వరకు మూడు రోజులపాటు మ్యాన్ కమిషన్ పర్యటించినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని సాంఘిక సంక్షేమ అధికారి హుస్సేన్ పీరా తెలిపారు. బోయ వాల్మీకి సమస్యలను అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్పించాలన్న డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధ్యాయనం చేయడానికి వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మడకశిర నియోజక వర్గంలో ఆయన మూడు రోజుల పాటు పర్యటించి వాల్మీకులతో కలిసి వారి సమస్యలను తెలుసుకుంటారన్నారు. ఈ అవకాశాన్ని బోయ వాల్మీకి కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా 104 వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో ఉన్న యూనియన్ బ్యాంక్ నందు మేనేజర్ చందన్ కుమార్, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారుల సమక్షంలో యూనియన్ బ్యాంక్ 104 వ్యవస్థ దినోత్సవంను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ చందన్ కుమార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కోటి 20 లక్షలు తో బ్యాంకు విస్తరించి ఉందని, 3,000 క్రాఫ్ లోన్లు 25 వేలు గోల్డ్ లోన్లు 1,000 లోన్లు గొర్రెలు,ఆవులకు 175 మహిళ గ్రూపులకు లోన్స్ వివిధ రకాల 80 లక్షల లోన్స్ ఖాతాదారులకు అందించమన్నారు. 98 శాతం క్రాఫ్ లోన్లు రెన్యువల్ చేస్తున్నారని మొండి బకాయిలు లేవన్నారు. ఖాతాదారులు ప్రతి ఒక్కరు చెక్ బుక్ లో ఏటీఎం తీసుకొని బ్యాంకు నందు సేవలు పొందాలన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ఖాతాదారులు బ్యాంకుకు సకాలంలో అన్ని బకాయిలు సరైన పద్ధతిలో చెల్లిస్తున్నందుకు ఖాతాదారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సబ్ మేనేజర్ షేక్ మన్సూర్ ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్, విశ్వనాథరెడ్డి చోటు, బాబా బ్యాంకు సిబ్బంది తదితరులు ఉన్నారు.

గతంలో జరిగిన అక్రమాలపై విచారణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ పంచాయతీ కార్యాలయంలో గతంలో కార్యదర్శిగా నాగమణి విధులు నిర్వహించి పలు అక్రమాలకు పాల్పడడంతో ఆమెను ఉన్నత అధికారులు గత 20 నెలల కిందట ఆమెను సస్పెండ్ చేశారు.పంచాయతీ నిధులు 50లక్షల దాకా నిధులను దుర్విని యోగం చేసిందని గతంలో రుజువు కావడంతో ఆమెపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సీఈవో భాస్కర్ రెడ్డిని విచారణ అధికారిగా నియమించడంతో శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె ఉన్న కాలంలో రికార్డులను పరిశీలించారు. ఇందులో అవినీతి జరిగిందని ప్రభుత్వము రికవరీ చేయడం జరుగుతుందన్నారు.ఎంపీడీవో సిద్ధారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు.

మండల పరిషత్ వాణిజ్య భవన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిషత్ కార్యాలయం ఎదుట 15వ ఆర్థిక సంఘం నిధులతో దాదాపు 54 లక్షల నిధులతో 10 రూములను వాణిజ్య సముదాయ భవనాల నిర్మాణాన్ని పూర్తిచేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పాల్గొని ప్రారంభించారు. మరల జిల్లా పరిషత్ గ్రాండ్ తో ఐదు రూములు నిర్మించడానికి 30 లక్షల నిధులతో కొత్త వాణిజ్య సముదాయ భవనాలు నిర్మించడానికి భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో పట్టణం అభివృద్ధి కోసం వాణిజ్య సముదాయ భవనాలు నిర్మించడం వలన సులభతర వ్యాపారాలు చేసుకోవడానికి బాగుంటుందని, ఇటువంటి ఆలోచన రావడం మంచిదని వీటి వలన కొంతమంది వ్యాపారాలు నిర్వహించుకుని ఆదాయ మార్గాలు ఏర్పడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీరాములు, వైస్ ఎంపీపీలు చంద్రకళ,రామాంజనేయులు, ఎంపీటీసీలు నిర్మల నారాయణస్వామి, శివయ్య, నాగరత్నమ్మ, జ్యోతిబాయ్, పద్మావతి, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ ఖాన్, జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో శివ శంకరప్ప, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్, అగ్రి చేర్మెన్ కొండలరాయుడు, నగర పంచా యతీ కమిషనర్ వంశీకృష్ణ,భార్గవ సర్పంచులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు,వైఎస్ఆర్సిపి నాయకులు నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రద్రోహి నరేంద్ర మోడీ గో బ్యాక్

విశాలాంధ్ర-పుట్టపర్తి: విశాఖపట్నం లో ప్రధాని మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఐ, ఏఐటియుసి నాయకులు నిరసన తెలిపారు. శుక్రవారం పట్టణం లోని హనుమన్ కూడలి నుంచి గణేష్ కూడలి వరకు మోడీ రాకను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి అంజి మాట్లాడుతూ విశాఖఉక్కు ప్రవేటికరణ ఆపాలని విభజన చట్టం లోని హామీలను అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అన్ని విధాలా మోసం చేసిన మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాట్లు చేయడం సిగ్గుచేటన్నారు.విశాఖఉక్కు లాభల్లో ఉన్న ప్రవేటుకు దారా దత్త చేయడం మానుకోవాలన్నారు. ప్రభుత్వ రంగసంస్థ లును ప్రవేటుకు అప్పజెప్పుతో భారత సంపదను కొల్లాగోడుతున్నారని ఆరోపించారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకుండఆంధ్రప్రదేశ్ను మోసం చేసిన మోడీకి ఆంధ్రప్రదేశ్లో అడుగు పెట్టె అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంగం జిల్లా అధ్యక్షులు వేమ నారాయణ, వ్యవసాయ కార్మికసంగం జిల్లా కార్యదర్శి గంగాధర్, సిపిఐ నాయకులువెంకటనారాయణ, బాషా మహిళా సంగం నాయకురాలు జయలక్ష్మి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఓబుల్ దేవర చెరువు: రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం వస్తున్న సందర్భంగా శ్రీసత్యసాయిజిల్లా ఓబుల్ దేవర చెరువు నందు సిపిఐ రైతు సంఘాల ఆద్వర్యం లో నిరసన కార్యక్రమము చేపట్టడం జరిగింది. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పూల శ్రీనివాసులు, సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు మాట్లాడుతూ దేశ ప్రధానిగా మోడీ ఏమి చేసారని, ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నారు ఎన్నికల హామీలో మీరు చెప్పిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు మరియు నూతన పరిశ్రమలు కేంద్ర విశ్వవిద్యాలయలు ఇచ్చిన తర్వాతనే మీరు ఆంధ్రప్రదేశ్ కు రండి మోడీ గో బ్యాక్ అని నినాదం చేస్తూ ఆంధ్ర రాష్ట్రానికి ఒకే ఒక పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ వరం చేయొద్దని, ప్రభుత్వ రంగ చేతిలో ఉంచాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా నరేంద్ర మోడీ ఆంధ్ర రాష్ట్రానికి చేసినటువంటి ద్రోహానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని, రైల్వే జోన్ కేటాయించాలని కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని ఉత్తరాంధ్ర రాయలసీమ వెనకబడిన ప్రాంతాలకి నిధులు కేటాయించాలని ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని అమరావతి రాజధానిగా ఉంచాలని డిమాండ్ చేశారు. అక్కులప్ప, లక్ష్మీనరసు, హనుమంతు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ కు చేసింది శూన్యమని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, అధ్యక్షులు సకల రాజా,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్యలు పేర్కొన్నారు.శుక్రవారం ప్రధానమంత్రి పర్యటన నిరసిస్తూ "నరేంద్ర మోడీ గో బ్యాక్...గో బ్యాక్"అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ దేశ ప్రధానిగా మోడీ ఏమి చేశారని ఆంధ్రప్రదేశ్కు వస్తున్నారని వారు ప్రశ్నించారు?ఎన్నికల సమయములో దేశ ప్రధాని ఇచ్చిన ఎన్నికల హామీలు ఏమయ్యాయని...??,ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, నూతన పరిశ్రమలు కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇచ్చిన తర్వాతనే ప్రధాన మంత్రి ఆంధ్రప్రదేశ్ కు రండి అని తెలిపారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒకే ఒక పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంటును ప్రైవేటువరం చేయవద్దని,ప్రభుత్వ రంగ చేతిలోనే ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసినటువంటి ద్రోహానికి వ్యతిరేకంగానే ఈ నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, రైల్వే జోన్ కేటాయించాలని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మించాలని, ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకి నిధులు వెంటనే కేటాయించాలని,ఏపీకి ప్రత్యేక హెూదాఇవ్వాలని,అమరావతినీ రాజధానిగా ప్రకటించాలనిడిమాండ్ చేశారు.